ప్రజాశక్తి

శనివారం 5 జులై 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల





పశ్చిమ ప్రకాశంపై ప్రత్యేక దృష్టి

- జల జీవన్‌మిషన్‌తో తాగునీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం
- వెలిగొండ ప్రాజెక్టుకు ప్రాధాన్యత
- డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్
- రూ. 1290 కోట్లతో తాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన



డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌ను అభినందిస్తున్న మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు



మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

ప్రజాశక్తి-మార్కాపురం

పశ్చిమ ప్రకాశంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు డిప్యూటీ సిఎం కె.పవన్ కళ్యాణ్ తెలిపారు. ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో కరువు తీవ్రంగా ఉందని, ఇక్కడ దాహం తీర్చుకునేందుకు రక్షిత నీరు కూడా అందుబాటులో లేదన్నారు. రెండు దశాబ్దాలుగా ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని పశ్చిమ ప్రాంత ప్రజలకు రక్షిత నీటితో దాహార్తి తీర్చేందుకు రూ.1290 కోట్ల నిధులు జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా మంజూరు చేసినట్లు తెలిపారు. మార్కాపురం పట్టణ శివారులోని నరసింహాపురం ఇలాఖాలో తాగునీటి పథకం నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పశ్చిమాన తాగునీరు, సాగునీరు లేక అభివృద్ధికి దూరంగా ఉందన్నారు. ఇక్కడి పరిస్థితులపై యువతలోనూ ఆందోళన నెలకొందన్నారు. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ఎప్పుడో పూర్తవ్వాల్సి ఉందన్నారు. గత వైసిపి ప్రభుత్వం వెలిగొండను పూర్తి చేయకుండా జాతికి అంకితం చేసిందని ఎద్దేవ చేశారు. ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టు కోసం రూ. 4వేల కోట్లు గత ప్రభుత్వం ఖర్చు చేయలేకపోయిందని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులో రూ. 4వేల కోట్లు పెద్ద లెక్కే కాదన్నారు. వైసిపి ప్రభుత్వ పాలన సక్రమంగా ఉంటే 11 సీట్లు ఎందుకు వస్తాయని ఎద్దేవ చేశారు. తాము కూడా 11 సీట్లు వచ్చిన పార్టీగా గౌరవిస్తున్నామన్నారు. సిఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కక్ష పూరితంగా పాలన సాగించడం లేదన్నారు. తప్పు చేసిన వారిని శిక్షించే విధంగా మాత్రమే పాలన సాగిస్తున్నామన్నారు. మార్కాపురంలో



తాగునీటి పథకానికి శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ సిఎం

కొందరూ దేవాదాయ భూములను ఆక్రమించారని, గత ప్రభుత్వ అండతో ఇదంతా జరిగిందనాృఉ. అలాంటి వారికి తరతరాల అడ్రస్ గల్లంతవుతుందని హెచ్చరించారు. దేవాదాయ భూమూలు, ఇతర భూములను అన్యాక్రాంతం చేసిన వారిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టును ప్రాధాన్యతలో చేర్చిందన్నారు. సాగునీరు, తాగునీటి అవసరాలు తీర్చేందుకు సిఎం చంద్రబాబు శ్రద్ధ చూపుతున్నారన్నారు. నీటి అవసరాలు తీరినప్పుడే ఇక్కడ పరిశ్రమలు వస్తాయన్నారు. అభివృద్ధితో పాటు యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రధాని మోడీ జల జీవన్ మిషన్ ద్వారా రూ. 26వేల కోట్లు మంజూరు చేసినా గత ప్రభుత్వం ఉపయోగించుకోలేదన్నారు. కేవలం రూ. 4వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. అదీ పైప్‌లైన్‌తో సరిపెట్టి నిధులు వృథా చేసినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పథకం నిధులు వినియోగించుకోలేదని, ఆ పథకాన్ని ▸ 2లో

దేశవ్యాప్త సమ్మెకు సిపిఎం మద్దతు

▸ 8లో

'అల్లూరి' ఆశయాలు కొనసాగించాలి

▸ 4లో

సూర్యావతి స్ఫూర్తితో ఉద్యమాలు

▸ 3లో

నేడు రైతు సెమినార్

హాజరుకానున్న ఎఐకెఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఆమ్రారామ్

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

కార్పొరేటీకరణ–వ్యవసాయ రంగంపై ప్రభావం అనే అంశంపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం రైతు సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఎపి రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు జుజ్జూరు జయంతి బాబు, పమిడి వెంకటరావు ప్రకటించారు. ఒంగోలు ఉత్తర బైపాస్ జంక్షన్ వద్ద నున్న బందావన్ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న సెమినార్‌లో ఎఐకెఎస్ జాతీయ ఉపాధ్యక్షులు, లోక్‌సభ సభ్యులు ఆమ్రరామ్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వి.కష్ణయ్య, కె. ప్రభాకర్ రెడ్డి, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు పాల్గొంటారన్నారు. వ్యవసాయం పూర్తి స్థాయిలో కార్పొరేటీకరణ అవుతోందని, వ్యవసాయ సంస్కరణల ప్రభావంతో సాగునీటి వనరులు కనుమరుగు అవుతున్నట్లు తెలిపారు. సాగు విస్తీర్ణం తగ్గిపోతుందన్నారు. ప్రభుత్వం వ్యవసాయ ప్రోత్సాహాలలో కోత విధిస్తున్నట్లు తెలిపారు. విత్తనాలు, పురుగు మందుల సరఫరా కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి వెళ్లిందని, కల్తీ విత్తనాలు, పురుగు మందుల కల్తీపై నియంత్రణ లేదని తెలిపారు. వ్యవసాయ పెట్టుబడులు గణనీయంగా పెరి గాయని, పెరిగిన పెట్టుబడులకు అనుగుణంగా గిట్టుబాటు ధర దక్కని పరిస్థితి ఉందన్నార. రైతుకు భరోసా కల్పించాల్సిన కేంద్రం కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో నిర్వహిస్తున్న రైతు సెమినార్‌లో రైతులు, కౌలు రైతులు, రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఖరీఫ్ సాగేనా..?

- వెంటాడుతున్న వర్షాభావం
- ఇప్పటి వరకూ 35 మిల్లీమీటర్ల లోటు వర్షం
- గతేడాది కన్నా తగ్గిన పంటల సాగు విస్తీర్ణం



ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

వర్షాలు తగ్గాయి. ఖరీఫ్ సీజన్‌కు వర్షం సరిపడా కురిసేలా కనిపించడం లేదు.జూన్ నుంచి ఖరీఫ్ సీజన్ ఆరంభమైంది. మంత్రులు, ఎమ్మెల్యేలు ఇటీవలే ఏరువాక ప్రారంభించారు. వర్షాభావం కొన సాగుతోంది.ఆశించినస్థాయిలో పంటలసాగు కనిపించలేదు.జూన్ దాటి జూలై వచ్చినా విత్తనాలు వేసేందుకు అవసరమైన వర్షం కురవలేదు. దీంతో పంటల సాగు కేవలం 3.87శాతమే జరిగింది.ఖరీఫ్ సాధారణ విస్తీర్ణం 4,62,944 ఎకరాలు. ఇప్పటి వరకూ 17.939 ఎకరాల్లో వివిధ పంటల సాగు జరిగింది. గతేడాది ఇదే సమయానికి 20,725 ఎకరాల్లో పంటల సాగు ఉంది.ఈ ఏడాది జూన్‌లో సరిపడా వర్షం కురవలేదు. ఇప్పటి వరకూ 35 మీల్లిమీటర్ల లోటు వర్షపాతం నమోదైంది.జూన్‌లో సాధారణ వర్ష పాతం 57.9 మిల్లీమీటర్లకు గానూ కేవలం 37.4 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.ఈనెలలో ఇప్పటి వరకూ 5.1 మిల్లీమీటర్లు కురిసింది. ఈ నెలలో వర్షాలు కురిస్తే పంటల సాగు పెరిగేందుకు ▸ 2లో

పశ్చిమ ప్రకాశాన్ని సస్యశ్యామలం చేస్తాం

జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

పశ్చిమ ప్రకాశం ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని దేవదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఈ ప్రాంత ప్రజలు సాగునీరు, తాగునీటి అవసరాల కోసం ఎప్పటినుంచో ఎదురు చూస్తున్నారన్నారు. సిఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పశ్చిమ ప్రకాశంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుందన్నారు. అందులో భాగంగా శాశ్వత తాగునీటి ఎద్దడి నివారణ కోసం రూ.1,290 కోట్లతో తాగునీటి ప్రాజెక్టును చేపట్టిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు చంద్రబాబు హయాంలో పూర్తవుతుందన్నారు. నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి, ఆత్మకూరు ప్రాంతాల్లోనూ వెలుగొండ జలాలు అవసరమన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం

ప్రభుత్వ పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని అన్ని పాఠశాలల్లో నూతనంగా చేరిన ఒకటో తరగతి విద్యార్థులకు శుక్రవారం పండుగ వాతావరణంలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. గురిజేపల్లి ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంఈవో ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను తల్లిదండ్రులు చక్కగా రడీ చేసి క్రమ శిక్షణతో పాఠశాలకు పంపించటం హర్షణీయమన్నారు. ముందుగా 1వ తరగతి విద్యార్థులను ఎంఈవో ఆంజనేయులు స్వాగతం పలికి పుష్ప గుచ్ఛం అందించారు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సదుపాయాలు వనరులు ఉపయోగించుకోవాలనీ, తల్లికి వందనం అందరికీ చక్కగా ఉపయోగ పడుతుందనీ, కేవలం డబ్బులనే కాకుండా విద్యార్థులకు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో ఏవి ఉపయుక్తంగా వుంటాయో చూడాలనీ, మేథో సంపత్తికి, మానసిక వికాసానికి ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల కృషి గమనించాలన్నారు. పలకలు, బలపాలు, నోట్ పుస్తకాలు పంచి అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో మొక్కలు నాటించి వాటి సంరక్షణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బయ్య, ఎస్ఎంసి చైర్మన్ మల్లారెడ్డి, ఉపాధ్యాయులు యస్ లలిత, గురవమ్మ, సునీత, తదితరులు పాల్గొన్నారు.



సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తున్న దృశ్యం

ఎస్సీల శ్మశానవాటికకు స్థల పరిశీలన

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని ఎం వేములపాడు గ్రామంలో ఎస్సీల శ్మశానానికి గ్రామంలోని సర్వే నెంబర్ 201లోని 50 సెంట్ల భూమిని మునీ పరివాహక పొలాల ప్రాంతాలను తహశీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డితో కూడిన బృందం శుక్రవారం పరిశీలించింది. ఈ కార్యక్రమంలో గ్రామ విఆర్ఓ షేక్ ముంతాజ్, వేములపాడు మాజీ ఉపసర్పంచ్ బోయళ్ల రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణానికి చెందిన చాట్ల క్లైమ్ స్టోన్ మాదిగ(22) అనే యువకుడు ఈ నెల 3వ తేదీ నుంచి కనిపించడం లేదు. ఇప్పటికే కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. యువకుడికి మతిస్థిమితం సరిగా ఉండదని కుటుంబ సభ్యులు తెలిపారు. యువకుడిని గుర్తిస్తే ఈ కింద నెంబర్లు 9177918965, 8639751547, 9391204057, 7386587347లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. పట్టణ ఎస్ఐ సైదుబాబు దర్యాప్తు చేపట్టారు.



చాట్ల క్లైమ్ స్టోన్

యువతలో నైపుణ్యం పెరగాలి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

యువతలో నైపుణ్యం పెరగాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సావిత్రి అన్నారు. శుక్రవారం పెద్దదోర్నాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డైరెక్టర్ ఆఫ్ కాలేజీ ఎట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు యూత్ ఫర్ సోషల్ ఇంపా ఇంపాక్ట్ ప్రోగ్రాం పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎఫ్ఎస్ఐ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులు సమాజంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటికి తగిన నూతన సూచనలను అందించమనేది ప్రధాన అంశమని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె డాక్టర్ విజయబాబు, కంప్యూటర్ డిపార్ట్‌మెంట్ రాజేష్ పాల్గొన్నారు.

పోతురాజుపెంటలో ఉచిత ఆధార్ క్యాంపు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండలంలోని పోతురాజుపెంట చెంచు గిరిజన గూడెంలో గల కమ్యూనిటీ హాలులో అసిస్ట్ ఆధ్వర్యంలో ఐటిడిఏ పీవో కె వెంకట శివప్రసాద్ ఆదేశాల మేరకు ఉచిత ఆధార్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు అసిస్ట్ ఫీల్డ్ కో-ఆర్డినేటర్ దారా వెంకట్రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికీ చెంచు గూడెల్లోని పిల్లలకు పుట్టిన తేదీ ధ్రువపత్రాలు లేవన్నారు. ఫలితంగా ఆధార్ కార్డులు తీసుకోలేక ప్రభుత్వ పథకాలు పొందలేకపోతున్నారన్నారు. వారి ఇబ్బందులు గమనించి ఉచిత ఆధార్ క్యాంపును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు యర్రగొండపాలెం తహశీల్దార్ డి మంజునాథరెడ్డి సూచనల ప్రకారం పుట్టిన తేదీ ధ్రువ పత్రాలు లేని వారి కోసం అసిస్ట్ సిబ్బంది చెంచు గూడేలకు వెళ్లి పిల్లల ఫోటోలు తీసుకొని సంబంధిత జిరాక్స్ కాపీలను జత పరచి డొమిసిల్ సర్టిఫికెట్లు 35 మందికి తహశీల్దార్ ద్వారా మంజూరు చేయించినట్లు తెలిపారు. వారిలో 19 మందికి కొత్తగా ఆధార్ కార్డుల కోసం ఎన్‌రోల్‌మెంట్ చేసినట్లు చెప్పారు. మరో 14 మంది పిల్లలకు బయోమెట్రిక్ అప్‌డేట్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎంయు ఏపీవో మధుసూదనరావు, అసిస్ట్ ఫీల్డ్ స్టాఫ్ కామ్లా నాయక్, వెంకటేశం, లక్ష్మీబాయి, బాల లక్ష్మీబాయి, వీరభద్రాపురం డిజిటల్ అసిస్టెంట్ రామాంజనేయరెడ్డితో పాటు విటిడిఏ సభ్యులు పాల్గొన్నారు.



ఆధార్ క్యాంపు నిర్వహిస్తున్న దృశ్యం

ఖరీఫ్ సాగేనా..?

(మొదటి పేజీ తరువాయి)

అవకాశం ఉంది. మరోవైపు ఇంకా పొగాకు వేలం కొనసాగుతోంది. బర్లీ పొగాకు కొనుగోళ్లు కూడా పూర్తి కాలేదు. ప్రస్తుతం శనగ వంటివి కోల్డ్‌స్టోరేజీల్లో నిల్వచేశారు. మిర్చి కూడా పూర్తిగా అమ్ముకోలేదు. ధరల్లేనందున స్టోరేజీల్లో పెట్టారు.ఇపుడు మళ్లీ ఖరీఫ్‌కు పెట్టుబడి కూడా లేదు. అయినప్పటికీ రైతులు పొలాలను దున్ని విత్తనాలు వేసేందుకు సిద్ధమయ్యారు. వర్షాభావం కొనసాగుతోంది. గతనెలలో వర్షం లోటుగా నమోదైంది.జూన్ ఆరంభంలోనే ఎండలు తీవ్రత పెరిగింది.వాతావరణంలో మార్పుల వల్ల ఇపుడు వర్షాల జాడ కూడా కనిపించడం లేదు. అక్కడక్కడా జల్లులు మాత్రమే కురుస్తున్నాయి. పొలాలు పదునయ్యే వర్షం ఎక్కడా లేనందున పొలాలన్నీ బీడులుగానే ఉన్నాయి. ఖరీఫ్‌కు ఆగస్టు వరకూ సమయం ఉన్నందున రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జేడీఏ శ్రీనివాసరావు తెలిపారు.వర్షాలు కురిస్తే పంటల సాగు చేపట్టవచ్చన్నారు.అందుకు విత్తనాలు కూడా సిద్ధంగా ఉన్నాయన్నారు.

పశ్చిమ ప్రకాశంపై ప్రత్యేక దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

రద్దు చేసేందుకు కేంద్రం నిర్ణయించిందన్నారు. తాము కేంద్రంపై ఒత్తిడి చేసి ఆ నిధులు వెనక్కుపోకుండా ఆపగలిగామన్నారు. ఈ ప్రాంతంలో తాగునీటి సమస్య తీర్చేందుకు రూ.1,290 కోట్లను కేటాయించినట్లు తెలిపారు.ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే 7 నియోజకవర్గాల్లోని 18 మండలాల పరిధిలోని 578 గ్రామాల్లో 10 లక్షల జనాభాకు రక్షిత నీటిని అందించవచ్చునని చెప్పారు. ప్రాజెక్టు 18-20 నెలల్లో పూర్తయ్యేలా తాను పర్యవేక్షిస్తానని చెప్పారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ మార్కాపురం ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. గత ప్రభుత్వం అదనంగా జిల్లాలు పెంచినట్లు తెలిపారు. అప్పుడే మార్కాపురం జిల్లాగా చేస్తే ఏం సొమ్ము పోయిందన్నారు. ప్రజల సౌలభ్యత కోసం చంద్రబాబు మార్కాపురం జిల్లాగా ప్రకటిస్తారని మరోసారి చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేస్తామని చెప్పారు. తల్లికి వందనం గురించి వైసిపికి మాట్లాడే అర్హత కూడా లేదన్నారు. అనంతరం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ గోపాలకృష్ణ, ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్. విజయ్‌కుమార్, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎపి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ చైర్మన్ షేక్ రియాజ్, టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

బీమా పథకంపై అవగాహన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని చిన్నగుడిపాడు గ్రామంలో అగ్రికల్చర్ ఇన్సూరెన్సు కంపెనీ వారి ఆధ్వర్యంలో రైతులకు వాతావరణ ఆధారిత పంటల బీమా పథకంపై అవగాహనా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి డి. జవహర్‌లాల్ నాయక్ మాట్లాడుతూ పత్తి పంట సాగు చేసిన ప్రతి రైతు గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద పంట సాగు ధ్రువీకరణ పత్రం తీసుకొని, భూమి పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ తీసుకొని కామన్ సర్వీస్ సెంటర్‌లో పత్తి పంటకు ఎకరానికి రూ.2,100 చొప్పున నమోదు చేసుకోవాలని తెలిపారు. పంటకు నష్టం వాటిల్లితే బీమా వర్తిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐసీ కంపెనీ ఏవో బలరాంస్వామి, ఎంపీటీసీ రాధాకృష్ణ, వ్యవసాయ సిబ్బంది నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని పేర్నమిట్ట సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఈ నెల 5న శనివారంనాడు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పేర్నమిట్టలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఒంగోలు ట్రాన్స్‌కో రూరల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీకాంత్ తెలిపారు. వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

ప్రజాశక్తి
శనివారం 5 జూలై 2025

'సూర్యావతి' స్ఫూర్తితో ఉద్యమాలు

ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి



సూర్యావతికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కొండపి

మహిళా ఉద్యమ నేత, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పనిచేసిన మానికొండ సూర్యావతి 32వ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం పెరిదేపిలో నిర్వహించారు. సభకు అంగలకుర్తి మాధవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ 1921లో కృష్ణాజిల్లా ఇందుపల్లిలో ఒక సంపన్న కుటుంబంలో పుట్టిన సూర్యావతి ఆనాటి సనాతన సాంప్రదాయాలకు అతీతంగా మహిళలను కూడ గట్టి సమానత్వ సాధన కోసం ఉద్యమాలు నడిపారన్నారు. వంటింటికి మహిళలు పరిమితమైన ఆ కాలంలో వీధుల్లోకి వచ్చి మహిళలను సమీకరించి ఉద్యమాలు నడిపించడం అసాధారణ విషయమన్నారు. గాంధీ పిలుపు మేరకు ఉన్నత కుటుంబాల్లో ఉన్న మహిళలు కొందరు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నటువంటి పరిస్థితి ఆనాడు ఉందన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య ప్రోద్భలంతో సూర్యావతి గ్రామీణ ప్రాంత మహిళలను సమీకరించి జాతీయోద్యమ బాట పట్టించారని అన్నారు. సూర్యావతి నాయకత్వంలో ప్రారంభమైన మహిళా ఉద్యమం నేడు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి అన్ని జిల్లాలలో పనిచేస్తుందని తెలిపారు. సూర్యవతి మహిళా ఉద్యమాలు నిర్మించడంతోపాటు మూడు దఫాలు నందమూరు గ్రామానికి పంచాయతీ సర్పంచ్ గా పని చేశారని తెలిపారు. 1958లో ఎమ్మెల్సీగా ఎన్నికై శాసన మండలిలో మహిళా హక్కులను చర్చ చేశారని అన్నారు. మండలాలు ఏర్పడిన తర్వాత 1987లో ఉంగుటూరు ఎంపీపీగా పని చేశారని, ఆ సందర్భంలో మహిళలకు మరుగుదొడ్ల నిర్మాణం కోసం కృషి చేశారని అన్నారు. సూర్యావతి చిత్రపటానికి ఐద్వా సీనియర్ నాయకురాలు అంగలకుర్తి పద్మావతి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు ఏ.విశ్రాంత, నాయకురాళ్లు యం. ని ర్మల, ఎ.అంజమ్మ, యం.సంపూర్ణ, ఎ.సుభాషిణి, యం. మమత, ఎల్.సుజాత, ఎల్.బసవరాణి, ఎం.నల్లమ్మ, యల్.నిర్మల, యల్.కమలమ్మ, కొండమ్మ, ఎ.కోమలి, కె.ద యమ్మ, ఎల్.దేవారం, ఎ.రజిత, డి.మరియమ్మ, పాల్గొన్నారు.

చెట్టు పైనుంచి జారి పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-వెలిగండ్ల

వెలిగండ్ల మండలం గుడిపాటిపల్లి గ్రామనికి చెందిన గోనా నాగభూషణం(53) జాల్లపాలెంలో చెట్టును కొట్టే క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడి గాయాల కాగా కనిగిరి ప్రభుత్వ హస్పటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. నాగభూషణానికి భార్య, నలుగురు ఆడపిల్లల సంతానం ఉన్నారు.



గాయాలైన ఉపాధ్యాయులు రామారావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్ర

సంస్థాగత ఎన్నికలపై సమావేశం

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి నియోజకవర్గ టిడిపి సంస్థాగత ఎన్నికలపై ఎమ్మెల్యే డాక్టర్ నరసింహారెడ్డి నియోజకవర్గ పరిశీలకులు గంగోడు నాగేశ్వరరావుతో కలిసి శుక్రవారం సాయంత్రం అమరావతి గ్రౌండ్లో సమావేశాన్ని నిర్వహించారు. మండలాల వారీగా పార్టీ అధ్యక్షులతో, ముఖ్య నాయకులతో సంస్థ గత ఎన్నికలపై చర్చించారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా నాయకత్వాన్ని ఎంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, కనిగిరి పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, ఆరు మండలాల మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

హంస గ్రానైట్ క్వారీలో తనిఖీ

ప్రజాశక్తి-చీమకుర్తి

ఆర్ఎల్ పురం పంచాయతీ పరిధిలోని హంస మినరల్స్ గ్రానైట్ క్వారీలో ఒంగోలు ఆర్డిఓ కె లక్ష్మీ ప్రసన్న తనిఖీలు చేపట్టారు. ఆర్ఎల్ పురం పంచాయతీ మరియు బోధవాడ పంచాయతీ పరిధిలో విస్తరించి ఉన్న హంస గ్రానైట్ క్వారీలో ప్రభుత్వ భూములు, వాగులు ఆక్రమించుకొని అక్రమ వ్యాపారం చేస్తున్నారని చేవుటూరి వెంకటేశ్వర్లు కలెక్టరుకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో శుక్రవారం తహశీల్దార్ ఆర్ బ్రహ్మయ్య, మండల సర్వేయర్ మోజస్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏఈతో కలిసి తనిఖీలు చేపట్టారు. విచారణ రిపోర్టును కలెక్టర్‌కు సమర్పించనున్నారు.

బండకాలనీలో 'సుపరిపాలనకు తొలి అడుగు'



కరపత్రాలు పంచుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-చీమకుర్తి

కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి అయిన సందర్భంగా స్థానిక బండ కాలనీలో శుక్రవారం రాత్రి టిడిపి నాయకులు సుపరిపాలన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రచారం నిర్వహించారు. మద్దిపాడు ఏఎంసీ చైర్మన్ మన్నంరాజేశ్వరి ప్రసాదు, తెలుగుదేశం సీనియర్ నాయకులు కాట్రగడ్డ రమణయ్య, కందిమల్ల గంగాధర్ రావు, గొల్లపూడి కోటేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు ముప్పూరు చలమయ్య, నర్రా నాగరాజు, బుజ్జి పాల్గొన్నారు.

దర్శి: మండలంలోని బట్టువారిపల్లెలో 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, దర్శి మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ టిడిపి అధ్యక్షులు పుల్లలచెరువు చిన్న, క్లస్టర్లు నానబాల అంకయ్య, రూపీనేని రామారావు, నారపుశెట్టి మధు, బట్టువారిపల్లి గ్రామ టిడిపి నాయకులు పులిమి ఎల్లయ్య, సంగ తిరుపతిరావు, సానే సుబ్బయ్య, జూపల్లి కోటేశ్వరరావు, బత్తుల శ్రీనాథ్, బాలకష్ణ, వాసు, గోవిందరెడ్డి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



నగదు అందజేస్తున్న దద్దాల నారాయణ యాదవ్

ప్రజాశక్తి-వెలిగండ్ల

పక్షవాతంతో బాధపడుతున్న గుమ్మళ్ళ కర్ర ఎస్సీ కాలనీకి చెందిన కుమ్మరి కుంట డేవిడ్, అదే గ్రామంలో కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న కుమ్మరికుంట దానియేలుకు వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ చెరో పది వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అన్ని విధాలా మీ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చాడు. దద్దాల నారాయణ యాదవ్‌కు బాధితుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు, జడ్పీటిసి గుంటక తిరుపతిరెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, గూడూరి అనిల్ బాబు, శ్యామల సాంబిరెడ్డి, ముక్కు వెంకటేశ్వర రెడ్డి, మేడం ఆదినారాయణ రెడ్డి, చెన్న కృష్ణయ్య, తాతపూడి నాని, శ్యామల ప్రసాద్, విమలమ్మ, మన్నేపల్లి యేసయ్య, మితికల వెంకట్, ఈర్ల శీను తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-టంగుటూరు

రెండు మెటారు బైకులు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన టంగుటూరు మండలంలోని కందులూరు-యర్రజర్ల మధ్య శుక్రవారం జరిగింది. కందులూరు ప్రాథమి పాఠశాలలో పని చేస్తున్న రామారావు విధులు ముగించుకొని బైక్‌పై ఒంగోలు వెళ్తున్నారు. కందులూరుకు చెందిన స్వాములు కందులూరు వస్తుండగా రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో ఇద్దరూ తీవ్ర గాయాల పాలయ్యారు. క్షతగాత్రులను ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

వెంకటేశ్వర్లు మృతి తీరని లోటు


టిడిపి సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావు



నివాళులర్పిస్తున్న పూర్ణచంద్రరావు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం కలికివాయి గ్రామానికి చెందిన రికార్డ్ అసిస్టెంట్ గనిపినేని వెంకటేశ్వర్లు మరణం తీరని లోటని టీడీపీ సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావు అన్నారు. శుక్రవారం మూలగుంటపాడులోని ఆయన నివాసంలో వెంకటేశ్వర్లు మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులు గనిపినేని రవిచౌదరిని పరామర్శించి ధైర్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. వీరి వెంట టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ, షేక్ సంధానీ భాష, షేక్ యస్దాని, ఇమ్మడిశెట్టి రామారావు, చిగురుపాటి శేషగిరి, ప్రముఖ వైద్యు లు డాక్టర్ బి.హరిబాబు, డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి, యుటిఎఫ్ నాయకులు జై.కేశవరాజు, పెముల బాబురావు ఉన్నారు.



రోశయ్యకు నివాళులర్పిస్తున్న దృశ్యం

కొణిజేటి రోశయ్యకు నివాళి

ప్రజాశక్తి-దర్శి

దర్శి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రోశయ్య 92వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దర్శి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భూమా సుబ్బారావు, సెక్రటరీ ఇ.రాము, ట్రెజరరు కొత్తమా సాయి, మానవత సంఘం అధ్యక్షులు దేవత ప్రసాదు, గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దేవత మహానంది, దర్శి మండల ఆర్యవైశ్య సంఘం నాయకుల బొగ్గర సుబ్బారావు, కొల్ల ఉదయభాస్కర్, చెంచయ్య, అచ్చు సత్యం, శ్రీధర్ల బసవయ్య, సింగంశెట్టి మల్లి, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు బచ్చు అనీల్, సూర్య, మహేష్, ఫ్రెండ్స్, శ్రీను, ప్రదీపు, మహేంద్ర, పవన్ తదితరులు పాల్గొని రోశయ్యకు నివాళులర్పించారు.

ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా

9న బ్యాంకు, ఇన్సూరెన్స్ రంగాల సమ్మె



చీడిపోతు శోభన్‌బాబు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రజావ్యతిరేక విధానాలు ప్రభుత్వరంగ ఆర్థిక సంస్థలైన బ్యాంకులు, ఇన్స్యూరెన్స్ రంగాలను కూడా ప్రభావితం చేస్తు న్నాయి. వాటి మనుగడకే ప్రమాదంగా మారాయి. అందుకే బ్యాంక్ ఉద్యోగ సంఘాలు ఎఐబిఇఎ (ఐబె), ఎఐబిఒఎ (ఐబో), బెఫీ, ఎఐఆర్ఆర్బిఇఎ (ఐరెబె), ఇన్స్యూరెన్స్ ఉద్యోగ సంఘాలు ఎఐఐఇఎ, ఎఐఎల్ఐఇఎఫ్, జిఐఇఎఐఎలు కూడా సమ్మెలో పాల్గొనాలని నిర్ణయించాయి. బ్యాంక్ ఇన్స్యూరెన్స్ రంగాల ఉద్యోగులందరూ జూలై 9 సమ్మెలో పాల్గొని విజయవంతం చెయ్యాలని విజ్ఞప్తి చేస్తున్నాయి. సామాన్య ప్రజలను బ్యాంకింగ్ సేవలకు దూరం చేస్తున్న విధానాలు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంస్కరణల పేరుతో ప్ర భుత్వ సంస్థలైన ఐసీఐసీఐ, హెచ్డీఎఫ్‌సి, యుటిఐ, ఆక్సిస్ బ్యాంక్‌లను ప్రైవేట్ రంగ బ్యాంకులుగా మార్చింది. ప్రభుత్వరంగ బ్యాంకులకు పోటీగా నిలబెట్టింది. ఈ బ్యాం కుల మూలధనం లో అత్యధిక శాతం విదేశీ పెట్టుబడులు చేరాయి. ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థల ఖాతాలు, రూ. వేలకోట్ల బడ్జెట్ నిధులు, డిపాజిట్లు నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఈ ప్రైవేటు బ్యాంకులకు బదిలీ అయ్యాయి. బ్యాంకుల జాతీయకరణ తరవాత 1990 ల నాటికి 60 శాతం వరకు పెరిగిన ప్రభుత్వరంగ బ్యాంకుల గ్రామీణ శాఖలు మళ్ళీ 26 శాతానికి పడిపోయాయి. వ్యవసాయం, గ్రామీణాభివద్ధి, ఎంఎస్ఎంఇ రంగాలకు బ్యాంక్ రుణాలు రోజురోజు కు నూతన ఆర్థిక విధానాలలో భాగంగా ఎన్ బిఎఫ్సిలు, పేమెంట్ బ్యాంకులు, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు, మైక్రో ఫైనాన్స్ కంపెనీలు రంగప్రవేశం చేశాయి. ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా రుణాలు అందని పేద మధ్య తరగతి ప్రజలు ఈజీ మనీ యాప్స్, గోల్డ్ ఫైనాన్స్ కంపెనీల ఉచ్చులోపడి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ప్రభు త్వ విధానాలు, ప్రాధాన్యతలు మారిన తరువాత కార్పొరేట్ కంపెనీలకు కావలసిన వేల కోట్ల రుణాలు 4-5 శాతం వడ్డీకి బ్యాంకులు మంజూరు చేస్తున్నాయి. ఎడ్యుకేషన్, హౌసింగ్, వెహికల్ లోన్లకు సామాన్య, మధ్యతరగతి ప్రజలు 9 నుంచి 11 శాతం చెల్లించాల్సి వస్తుంది. కనుక సామాన్య ప్రజలకు, వ్యవసాయ రంగానికి, గ్రామీణాభివద్ధికి ఋణాలు అందాలన్నా, ప్రజలందరికీ బ్యాంకింగ్ సేవలు చేరాలన్న ప్రభుత్వరంగ బ్యాంకులు బలపడాలి, గ్రామీణ శాఖలు విస్తరించాలి.

అన్నిరంగాలలో అమలయ్యే ఆర్థిక విధానాలు ఒక్కటే, ఉద్యోగులు కార్మికుల సమస్యలు ఒక్కటే. కాబట్టి విడివిడి కార్యాచరణ, ఉద్యమాలకంటే దేశజనాభాలో అత్యధిక శాతంగా ఉన్న ఉద్యోగులు, కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు, రైతాంగం సంయుక్తంగా చేస్తున్న జూలై 9 జాతీయ సమ్మెలో పాల్గొనాలని నిర్ణయించాయి. విజయవంతం చెయ్యాలని ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న బ్యాంక్, ఇన్స్యూరెన్స్, గ్రామీణబ్యాంక్ ఉద్యోగులకు విజ్ఞప్తి చేస్తున్నాయి.



పుస్తకాలు పంపిణీ చేస్తున్న యూనియన్ నాయకులు

పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి - చీరాల

పేద విద్యార్థులకు ఉచితంగా విద్య అందించాలనే సంకల్పంతో ట్యూషన్ సెంటర్ ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి సహకరిస్తున్న ఏకలవ్య ట్యూషన్ సెంటర్ సేవలు అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఐసిఇయు 75వ వార్షికోత్సవం సందర్భంగా పేరాల గాంధీ నగర్‌లోని ట్యూషన్ సెంటర్ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్సిల్స్ పలకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎల్ఐసి ఉద్యోగుల సంఘం నాయకులు ఆర్‌వివిఎస్ రామిరెడ్డి మాట్లాడుతూ ఎల్ఐసి ఉద్యోగుల సంఘంగా ఉద్యోగుల ప్రయోజనాలు కోసం పోరాడుతూనే సామాజిక భాధ్యతగా సేవా కార్యమాలు నిర్వహిస్తుంటామని తెలిపారు. తమ సంఘం వార్షికోత్సవం సందర్భంగా నోట్ బుక్స్ అందిచడం గర్వంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో బ్రాచి మేనేజార్ రమేష్, యూనియన్ అధ్యక్షులు టి విజయ్ కుమార్, హరి ప్రసాద్, సుబ్బారావు, ప్రత్యూష, సిఐటియు నాయకులు ఎన్ బాబురావు, టీచర్ సుజిత పాల్గొన్నారు.



వాహనాలు అందజేస్తున్న మంత్రి సత్యప్రసాద్

మెప్మా సిబ్బందికి వాహనాలు అందజేత

ప్రజాశక్తి - రేపల్లె

మహిళల ఆర్థిక స్వావలంబనకు, సాంకేతిక సహకారం అవసరమని రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో పేదరిక నిర్మూలన సంస్థ రిసోర్స్ పర్సన్లకు అవగాహన కల్పించారు. పొదుపు సంఘాల ఏర్పాటుతోనే మహిళల ఆర్థిక సాధికారత సాధ్యం అవుతుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడాలంటే, అవసరమైన శిక్షణతో పాటు, సాంకేతిక సహకారం అందజేయాలని అన్నారు. పొదుపు సంఘాలు ప్రభుత్వం అందజేస్తున్న లింకేజీ రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. అనంతరం రిసోర్స్ పర్సన్లకు బయోమెట్రిక్ డివైస్‌లు, ట్యాబ్‌లు, రాపిడో బైక్‌లు పంపిణీ చేశారు. ట్యాబ్‌లు, బైక్‌లు మెప్మా ఆర్పీల పనితీరును వేగవంతం చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో కమిషనర్ సాంబశివరావు, మెప్మా కమ్యూనిటీ మిషన్ మేనేజర్ సిహెచ్ అరుణకుమారి, మెప్మా ఆర్గనైజర్లు, ఆర్పీలు పాల్గొన్నారు.



చుండూరులో పర్యటిస్తున్న ఆనందబాబు

ప్రభుత్వ ఫలాలు ఇంటింటికీ చేర్చాలి

ప్రజాశక్తి - వేమూరు

ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికీ చేర్చాలని శాసన సభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం చేపట్టారు. ఏడాదిలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు నమోదు చేసుకున్నారు. పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ప్రతి రోజు 25 నుంచి 30 గృహాలను సందర్శించాలని సూచించారు.

'అల్లూరి' ఆశయాలు కొనసాగించాలి



బాపట్లలో నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - బాపట్ల

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో విద్యార్థుల సమస్యలపై పోరాడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి టి కృష్ణమోహన్ అన్నారు. అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు భాను తేజ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా గిరిజనులను చైతన్యపరిచి స్వతంత్ర పోరాటంలో అలుపెరుగని ఉద్యమం నిర్వహించి పోరాడిన యోధుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. నాడు గిరిజనుల హక్కుల కోసం అల్లూరి సీతారామరాజు అనేక పోరాటాలు నిర్వహిస్తే నేడు పాలకులు గిరిజన హక్కులు కాలరాస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చందు, జీవన్ పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న నాయకులు

కారంచేడు : అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో స్వాతంత్రోద్యమ ఆశయాలను కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ మాజీ ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి పి కొండయ్య అన్నారు. మండలంలోని స్వర్ణ జడ్పీ ఉన్నత పాఠశాల్లో జరిగిన అల్లూరి సీతారామరాజు జయంతి సభలో ఆయన మాట్లాడారు. అటవీ సంపద గిరిజనులకు చెందాలని సీతారామరాజు పోరాడితే నేడు అడవి మొత్తం కొత్త పెట్టుబడుదారులకు నేటి ప్రభుత్వం కట్టబెడుతుందని అన్నారు. నాటి బ్రిటిష్ ప్రభుత్వం కంటే మించి నేటి ప్రభుత్వం ప్రజలను వంచిస్తుందని అన్నారు. నాటి స్వతంత్ర సమరయోధులు స్వేచ్ఛ భారతం కోసం, నిరుద్యోగానికి వ్యతిరేకంగా పేదలు, రైతాంగం కోసం పోరాడారని అన్నారు. అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్ర ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అల్లూరి జీవిత చరిత్రపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలను స్వర్ణ గ్రామ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన ఏ చాందిని, ప్రీతి, కమలేష్, సింధుశ్రీలకు ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జెవివి రాష్ట్ర కార్యదర్శి కుర్రా రామారావు అల్లూరి సీతారామరాజు ఏకపాత్ర ప్రదర్శించి ఉపన్యాసం చేశారు. స్వర్ణ పాఠశాల్లోని విద్యార్థులు ప్రైవేటు విద్యా సంస్థల కంటే ఎక్కువ మార్కులు సాధించడాన్ని పలువురు అభినందించారు. మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ నాయకులు బి శంకర్, కౌలు సంఘం నాయకులు పి ఏడుకొండలు, పి శ్రీనివాసరావు, పాఠశాల హెచ్ఎం పాల్గొన్నారు.

పంగులూరు : స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా 'ప్రజాశక్తి' ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు శుక్రవారం నిర్వహించారు. 'స్వాతంత్ర పోరాటంలో అల్లూరి సీతారామరాజు' అనే అంశంపై వ్యాసరచన పోటీ



అల్లూరి చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న పర్చూరు ఎంపిడిఒ

నిర్వహించారు.. పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల నిర్వహణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమేపల్లి శ్రీనివాసరావు, తెలుగు ఉపాధ్యాయిని వడ్లమూడి లక్ష్మీకాంతమ్మ, స్పెషల్ ఎడ్యుకేటర్ రామరాజు, భాస్కర మూర్తి, ఫిజికల్ సైన్స్ అసిస్టెంట్ రావి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పర్చూరు : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి ఎంపిడిఒ వి ప్రద్యుమ్న కుమార్, ఈఓపిఆర్డీ కె సత్యనారాయణ పూల మాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ సహాయకులు వాసుదేవరావు, ఎపిఎం రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి ఎ మస్తానరావు, ఎంఈఓ పి వెంకట్రామయ్య పాల్గొన్నారు.



అల్లూరికి నివాళులర్పిస్తున్న చీరాల ఎస్ఎఫ్ఐ నాయకులు

చీరాల : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్వతంత్ర సమర యోధులు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సభ స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు బి వెంకట కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బండి బిక్షాలుబాబు మాట్లాడారు. అల్లూరి సీతారామరాజు పోరాట పటిమ, త్యాగనిరతి నేటి విద్యార్థి లోకానికి ఆదర్శం కావాలని అన్నారు. విద్యార్థులు దేశభక్తి భావాలు కలిగివుండాలని అన్నారు. సామాజిక సమస్యలపై గొంతు విప్పాలని, భవిష్యత్ నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకట కుమార్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఎస్ఎఫ్ఐ పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు గుమ్మ శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు వి భగవాన్ దాస్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు రమేష్

అద్దంకి : స్థానిక ప్రకాశం ప్రభుత్వం జూనియర్ కళాశాల నందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సభ శుక్రవారం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు, ఎజిపి వై రమేష్. కళాశాల ప్రిన్సిపాల్ యు కోటేశ్వరమ్మ. కాంట్రాక్ట్ లెక్చరర్స్ యూనియన్ నాయకులు కె బుజ్జిబాబు, డాక్టర్ జి ఆనంద్ బాబు పాల్గొన్నారు. విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆయుర్వేదం భాష ఆఫీసులో ఘనంగా



అల్లూరికి నివాళర్పిస్తున్న భట్టిప్రోలు ఎస్ఎఫ్ఐ నాయకులు

నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు శివధర పూర్ణచంద్రరావు, ట్రెజరర్ గురుశేఖర్, మాజీ రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, అద్దంకి లేవీ ప్రసాద్, అంజాద్ భాష, మొహమ్మద్ రఫీ, మన్నం త్రిమూర్తులు, పిఎల్‌వి నరసింహారావు, యక్కల రామారావు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : స్థానిక టిఎం రావు ఉన్నత పాఠశాల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సభ నిర్వహించారు. సభలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి మనోజ్ మాట్లాడారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా గిరిజనులను చైతన్యపరిచి అల్లూరి చేసిన వీరోచిత పోరాటం నేటి తరానికి ఆదర్శం కావాలని అన్నారు. గిరిజన హక్కులు, దేశస్వాతంత్ర్యం కోసం అల్లూరి పోరాటం చేస్తే నేటి పాలకులు గిరిజన చట్టాలు రద్దు చేసి గిరిజనులకు ద్రోహం చేస్తున్న తీరు ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. స్కూల్ విద్యార్థి అకాష్ వేసిన అల్లూరి సీతారామరాజు వేషధారణ ఆకట్టుకుంది. ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి స్కూల్ హెచ్ఎం రామ కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు కోటేశ్వరమ్మ పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్కూల్ టీచర్ ఉమామహేశ్వరరావు, స్వామి వివేకానంద, జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళీధర్, సత్య రత్నం, లక్ష్మీపార్వతి, సుబ్బారావు పాల్గొన్నారు.

యద్దనపూడి : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పిటివి కృష్ణ, గ్రామ సర్పంచి పాల్గొన్నారు.



కొల్లూరులో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి

కొల్లూరు : స్థానిక ఐటిఐ కళాశాల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన మన్యవ విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మనోజ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొనిగల సుబ్బారావు పాల్గొన్నారు.

చిన్నగంజాం : మండలంలోని కడవకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో ప్రధానోపాధ్యాయులు కుర్రా రామారావు అధ్యక్షతన అల్లూరి సీతారామరాజు జయంతి సభ నిర్వహించారు. అల్లూరి పోరాట స్ఫూర్తి విద్యార్థులకు ఆదర్శం కావాలని అన్నారు. జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య వర్ధంతి, స్వామి వివేకానంద వర్ధంతి వర్ధంతి సందర్భంగా వారి సేవలు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి వీరప్రసాద్, బి భాస్కర్, ఎస్ ప్రసాదు, బి పద్మ కుమారి, ఎన్ సుధావాణి, ఎస్ త్రిపురాంతకరావు, జె శ్రీనివాస్, ఎం సురేష్, అరుణ్ కుమారు, లక్ష్మీ పాల్గొన్నారు.



పంగులూరులో వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థులు



యద్దనపూడిలో అల్లూరికి నివాళి అర్పిస్తున్న అధికారులు



అల్లూరికి నివాళులర్పిస్తున్న హెచ్ఎం కుర్రా రామారావు

రోశయ్యకు ఘన నివాళి


నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య పేరును బాపట్ల జిల్లాకు పెట్టాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా డిమాండ్ చేశారు. డిసిసి కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి. రోశయ్య 93వ జయంతి శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ సైదా మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య 16 సార్లు కాంగ్రెస్ పార్టీ నుంచి ఆర్థిక శాఖ మంత్రిగా బడ్జెట్ ప్రవేశపెట్టిన మహనీయుడని కొనియాడారు. ఆయన రాజకీయ జీవితమంతా కాంగ్రెస్ పార్టీ అభివద్ధికి అలుపెరగని కషి చేశారన్నారు. కోనసీమకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు, నెల్లూరుకు శ్రీ పొట్టి శ్రీరాములు పేరు, కడపకు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి పేరు, కష్ణాజిల్లాకు ఎన్టీఆర్ గారి పేరు ఎలా నామకరణం చేశారో, వేమూరులో జన్మించిన మహనీయుడు కొణిజేటి రోశయ్య పేరు బాపట్ల జిల్లాకు నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. ఒంగోలు బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన కొణిజేటి రోశయ్య విగ్రహం దగ్గర ఉన్న వాటర్ ఫౌంటెయిన్, లైటింగ్ ను తొలగించడ౦ దుర్మార్గమని, వెంటనే విగ్రహం వద్ద తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. లేకపోతే కాంగ్రెస్ పార్టీ తరపున కొణిజేటి రోశయ్య అభిమాన సంఘంతో కలిసి, ఉద్యమం చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో అసంఘటిత కార్మికుల రాష్ట్ర అధ్యక్షులు, దర్శి ఇన్‌ఛార్జి కైపు వెంకట కష్ణారెడ్డి , డిసిసి వైస్ ప్రెసిడెంట్ గోరంట్ల కోటేశ్వరరావు ,సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు, అసంఘటిత కార్మికుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలగతోటి సుధీర్ వర్మ ,డిసిసి ప్రధాన కార్యదర్శి ఇరిగినేని వెంకట నరసయ్య, మాజీ జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ ,మైనారిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ వలి, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఈమని కోటేశ్వరరావ, వత్సవాయిశ్రీనివాసరాజు ,కందుల కృష్ణ బాబు పాల్గొన్నారు.

వంగవీటి రంగా ఆశయ సాధనకు కృషి


నివాళులర్పిస్తున్న ఎంపీ మాగుంట

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

బడుగు, బలహీన వర్గాల కోసం పనిచేసిన వంగవీటి రంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల సంజీవకుమార్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు వంగవీటి మోహన రంగా 78వ జయంతిని శుక్రవారం నిర్వహించారు. తొలుత స్థానిక రామ్ నగర్ ఒకటో లైన్ ఉన్న రంగా విగ్రహానికి ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, ఎఎంసి మాజీ చైర్మన్ అయినాబత్తిన ఘనశ్యామ్, డాక్టర్ నారపుశెట్టి శ్రీనివాసరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాగుంట మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సమస్యల పోరాటానికై తన ప్రాణాలను సైతం అర్పించిన మహనీయుడు వంగవీటి రంగా అని కొనియాడారు. రంగా గారి ఆశయాలను కొనసాగించాలని కోరారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ మంత్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ మచిలీపట్నం జిల్లాకు వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలన్నారు. కాపులను బిసి జాబితాలో చేర్చాలన్నారు. అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు నరహరి సాంబయ్య, ప్రధాన కార్యదర్శి తంజావూరి శ్రీనివాసమూర్తి, పసుపు లేటి శ్రీనివాసరావు, కోశాధికారి నంద్యాల శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమ్మడిశెట్టి శ్రీనివాసరావు, అయినాబత్తిన గోపి కష్ణ, మహిళా నాయకురాలు నక్కా ప్రమీల, పొత్తూరి రాజ సులోచన, చింతలపల్లి నారాయణ, మేకల నారాయణ, పెంట్యాల శ్రీనివాసరావు, తోట రామారావు, మిరియాల వెంకటేశ్వర్లు, సూర్నేని పోలేరయ్య, కూట శ్రీనివాసరావు, శెట్టి సుబ్రహ్మణ్యం, మారిశెట్టి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఎకెయు ఓఎస్‌డిగా ప్రొఫెసర్ రాజ మోహన్ రావు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఆంధ్రకేసరి యూనివర్సిటీలో పరిపాలనపరమైన సౌలభ్యం కోసం ఎకెయు ఉప కులపతి ప్రొఫెసర్ డివిఆర్. మూర్తి సూచనల మేరకు పలు అడ్మిన్ స్థానాలలో మార్పులు చేసినట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు శుక్రవారం తెలిపారు. ఒఎస్‌డిగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.రాజ మోహన్ రావును నియమించినట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్‌గా వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎన్.నిర్మలా మణిని నియమించినట్లు తెలిపారు. సిడిసి డీన్‌గా పనిచేస్తున్న ప్రొఫెసర్ జి. సోమ శేఖరను కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, వైస్ ప్రిన్సిపల్ గా నియమించినట్లు తెలిపారు. సిఇగా పనిచేస్తున్న డాక్టర్ రాజును సిడిసి డీన్‌గా నియమించినట్లు తెలిపారు. నూతనంగా విధుల్లో చేరనున్న అడ్మిన్లు తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకూ కొనసాగుతారని తెలిపారు. నూతన అడ్మిన్లకు ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు నియామక పత్రాలు అందజేసి అభినందించారు.

10న మెగా సమావేశం నిర్వహించాలి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఈనెల 10న మెగా సమావేశం నిర్వహించాలని ఆర్ఐఒ ఎ.సైమన్ విక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు, ఏపీ మోడల్ జూనియర్ కళాశాలలు, సాంఘిక సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ జూనియర్ కళాశాలలు, హై స్కూల్ ప్లస్, కేజీబీవీలు మరియు ప్రైవేట్ అన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాల యాజమాన్యాల ప్రిన్సిపల్స్ తమ కళాశాలల్లో మెగా సమావేశం వైభవంగా జరిపించాలని ఆయన తెలిపారు. మెగా సమావేశంలో ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి మరియు డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వారు నిర్దేశించిన మార్గదర్శకాలను ఉత్తర్వులను విధిగా అనుసరించాలని సూచించారు విద్యార్థుల తల్లిదండ్రులకు మెగా సమావేశానికి సంబంధించిన సమాచారం, ప్రాధాన్యత తెలుపుతూ ఆహ్వానాలు పంపాలన్నారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులతో హాజరయ్యేలా చూడాలన్నారు.

పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం : ఎస్‌పి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ఎళ్లవేళల సిద్ధంగా ఉంటామని ఎస్‌పి తుషార్ డూడి తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కానిస్టేబుల్ బిల్లా రమేష్ సతీమణి జెమినికి ఫ్లాగ్ ఫండ్, విడో ఫండ్ చెక్కులను శుక్రవారం ఎస్‌పి అందజేశారు. కానిస్టేబుల్ బిల్లా రమేష్ 2009 బ్యాచ్‌కు చెందినవారు. బాపట్ల జిల్లా వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తించేవారు. 2025 ఏప్రిల్ 7న ఆయన మతిచెందారు. ఆయన సతీమణి జెమినికి విడో ఫండ్ రూ.50వేలు, ఫ్లాగ్ ఫండ్ రూ.25 వేల చెక్కును అందజేశారు. పోలీసు శాఖలో అంకిత భావంతో విధులు నిర్వహించే సిబ్బంది మరణించడం బాధాకరమని పేర్కొన్నారు.అలాంటి వారి కుటుంబాలకు పోలీసు శాఖ అండగా నిలుస్తుందన్నారు. ఏ సమస్య వచ్చినా, ఏ సహాయం అవసరమైనా తక్షణమే స్పందించి సహాయాన్ని అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఎస్‌పి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్ త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఒ బి సెక్షన్ సూపరింటెండెంట్ కె.రాధిక, డీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల వేదికగా పవన్‌కళ్యాణ్ బహిరంగ సభ

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్న బహిరంగ సభ ఎన్నికల సభగా సాగింది. గత వైసిపి ప్రభుత్వంపై ఎక్కుపెట్టి మాటలు తూటాల్లా పేల్చారు. జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ. 1,290 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న తాగునీటి ప్రాజెక్టు శంకుస్థాపన అనంతరం నిర్వహించిన బహిరంగ సభ అందుకు వేదికగా నిలిచింది. వైసిపి ప్రభుత్వం పాలన సక్రమంగా అందిస్తే 11 సీట్లు ఎందుకు వస్తాయని ఎద్దేవ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు జరుగుతాయన్నారు. వైసిపి మాత్రం రెచ్చగొట్టేలా వ్యవహరిస్తోందన్నారు. గత ఎన్నికల్లో ఆదరించిన విధంగా ఏ ఎన్నిక వచ్చినా కూటమి నేతలను ఆదరించాలని కోరారు.

బాలినేని అంశం ప్రస్తావన

డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులరెడ్డి అంశాన్ని ప్రస్తావించారు. తనకు ముఖ్యమైన వారిలో బాలినేని ఒకరన్నారు. గత వైసిపి ప్రభుత్వంలోనూ బాలినేనితో సాన్నిహిత్యం ఉందన్నారు. జనసేనలో చేరిన బాలినేనితో టిడిపి నేతలు సఖ్యతగా మెళగాలని దామచర్ల జనార్ధన్‌ను దృష్టిలో పెట్టుకుని మాట్లాడారు. అన్ని వేళ్ల కలిస్తేనే పిడికిలి బిగుస్తుందన్నారు. టిడిపి, బిజెపి, జనసేన అనే బేధం లేకుండా వ్యవహరించాలన్నారు. ఒకరు చిన్న, ఇంకొకరు పెద్ద అనే తేడా ఉండకూడదన్నారు. 2029లో మళ్లీ అధికారంలోకి రావాలంటే కలిసి పనిచేయాల్సిందేనన్నారు. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్ డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ను సత్కరించి జ్ఞాపికను అందజేశారు.


డిప్యూటీ సిఎంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మంత్రి స్వామి


డిప్యూటీ సిఎంకు బొకే జనసేన నేత ఇమ్మడి కాశీనాథ్, ఎమ్మెల్యే కందుల


పవన్ కళ్యాణ్‌కు మొక్క అందజేస్తున్న జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్


మాజీ మంత్రి బాలినేనితో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం


డిప్యూటీ సిఎంతో వరికూటి నాగరాజు


డిప్యూటీ సిఎంతో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాంనారాయణరెడ్డి


డిప్యూటీ సిఎంతో మాట్లాడుతున్న డాక్టర్ నూకసాని బాలాజీ


డిప్యూటీ సిఎంకు మొక్క అందజేస్తున్న ఎస్‌పి దామోదర్


పుష్ప గుచ్ఛం అందజేస్తున్న దామచర్ల జనార్ధన్



అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

అభివృద్ధి కార్యచరణ ప్రణాళిక

ప్రజాశక్తి - వేమూరు

నియోజకవర్గ అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని శాసన సభ్యులు నక్క ఆనందబాబు అధికారులను ఆదేశించారు. తన క్యాంపు కార్యాలయంలో అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. విజన్ 2047, పి4 కార్యక్రమాలపై చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని 15శాతం వృద్ధిరేటు సాధించాలనే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. బంగారు కుటుంబాలు, మార్గదర్శులను గుర్తించి అవసరమైన ప్రభుత్వ పథకాల మద్దతు అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. వివిధ శాఖల అభివృద్ధి పనులపై సమన్వయంతో కార్యాచరణ రూపొందించాలని అన్నారు. సమావేశంలో నియోజకవర్గం ప్రత్యేక అధికారి, బాపట్ల డిఆర్డిఎ పిడి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కౌలు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు

కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

ప్రజాశక్తి - పర్చూరు

కౌలు రైతులందరికీ యజమానితో నిమిత్తం లేకుండా కౌలు రైతు కార్డులు ఇవ్వాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు అన్నారు. స్థానిక రామానాయుడు ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్లో శుక్రవారం జరిగిన కౌలు రైతు సంఘం జిల్లా విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. భేషరతుగా కౌలు రైతులందరికీ గ్రామ సభలు జరిపి కౌలు కారులు ఇవ్వాలని కోరారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైనదని అన్నారు. పొగాకు కొనుగోలు మందకోడిగా సాగుతుందని, మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. మిర్చి రైతు పరిస్థితి దిక్కుతోచని స్థితిలో ఉందని అన్నారు. మరలా పంటలు వేసే తరుణం వచ్చినా పండిన పంటలు అమ్ముడుపోక పెట్టుబడులు లేక రైతు దీనావస్థలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కైలు కార్డులు ఇచ్చి బ్యాంకు రుణ సౌకర్యం కల్పించి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని కోరారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని కౌలు రైతులకు వర్తింపజేయాలని కోరారు. కౌలు రేట్లు చాలా భారంగా ఉన్నాయని, కౌలు రైతులు ఉమ్మడిగా కౌలు రేట్లు తగ్గించుకోవాలని కోరారు. దేవాదాయ భూములు సాగు చేస్తున్న రైతులకు కౌలు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు పి కొండయ్య మాట్లాడుతూ కౌలు రైతు సంఘం మండల మహాసభలు జరపాలని కోరారు. జూలై 20న స్వర్ణ గ్రామంలో జిల్లా మహాసభలకు అన్ని మండలాల నుండి కౌలు రైతులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశానికి టి ఏషయ్య అధ్యక్ష వహించారు. సమావేశంలో రైతు సంఘం ఉపాధ్యక్షులు బండి శంకరయ్య, పి ఏడుకొండలు, గోవిందు, వెంకట్రావు, రహీం, కొమ్మినేని శీను, డేవిడ్ పాల్గొన్నారు.

6న జూనోసిస్ దినోత్సవం

ప్రజాశక్తి - అద్దంకి

పశు సంహార్ధక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 6న ఏరియా పశు వైద్యశాల ఆవరణలో జూనోసిస్ డే కార్యక్రమం జరుగుతుందని సహాయ సంచాలకులు డాక్టర్ కెవి బ్రహ్మయ్య తెలిపారు. పట్టణ, పరిసర ప్రాంత గ్రామాల్లోని కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాక్సిన్ పూర్తిగా ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. రేబిస్, బ్రూసెల్లోసిస్, ఆంత్రా స్, జ్వరము వంటి వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పూర్తి ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి ప్రత్యేక సంచిక పంపిణీ చేస్తున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్



ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు పంపిణీ చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - రేపల్లె

కార్మిక చట్టాలు రద్దు చేసి కేంద్ర ప్రభుత్వం నూతనంగా అమలులోకి తీసుకు రానున్న లేబర్ కోడ్స్‌ను వ్యతిరేకిస్తూ కార్మికవర్గం ఈనెల 9న దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ కోరారు. పట్టణంలో కార్మికుల పని ప్రదేశాల్లో ప్రచారం నిర్వహించారు. ఓల్డ్ టౌన్ అంకమ్మ తల్లి బజార్ ముఠావర్కర్స్ వద్ద మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి స్వాతంత్ర పూర్వం నుండి కార్మిక వర్గం అశేష పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలు రద్దు చేసి యజమానులు, కార్పొరేట్ అధిపతులకు మేలు చేకూర్చే విధంగా 4లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని అన్నారు. పనిగంటలను పెంచి వెనకటి రోజులకు తీసుకెళ్ళే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారని అన్నారు. 2009 నుండి వేతన సవరణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయకుండా కాలయాపన చేస్తున్నాయని, కార్మికులకు ద్రోహం చేస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు, అంకమ్మ తల్లి బజార్ ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు డి శ్రీనివాస్, వెంకటేష్, ఎన్ మధు, రామాంజనేయులు పాల్గొన్నారు.

అమృతలూరు : కార్మికులు పోరాడి సాధించు కున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటిస్థానంలో కేంద్ర ప్రభుత్వం తెస్తున్న 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ జరిగే అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు బి అగస్టీన్ కోరారు. అంగన్‌వాడీ యూనియన్ ఆధ్వర్యంలో సిడిపిఒ ఎ లక్ష్మీదేవికి సమ్మె నోటిస్ అందజేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ లీడర్ పి బసవమ్మ, యూనియన్ నాయకులు ఎస్ అరుణ, ఎస్ నీరజ, జె రూపారాణి, లక్ష్మి పాల్గొన్నారు.



అమృతలూరు సిడిపిఓకు వినతి పత్రం అందజేస్తున్న కార్యకర్తలు

అద్దేపల్లిలో పడకేసిన పారిశుధ్యం



మురుగు కాల్వ తూములు పూడిపోగా నిలిచిన నీరు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రంమైన భట్టిప్రోలులో అద్దేపల్లి గ్రామంలో మురుగు సమస్య తీవ్రమై ప్రజలు అవస్థలు పడుతున్నారు. అద్దేపల్లి మునసబు బజారులో గత కొన్ని నెలలుగా పంచాయతీ సిబ్బంది మురుగు కాలువ శుభ్రం చేయకపోవడంతో కాలువల్లో గడ్డి పెరిగి నీరు బయటకు వెళ్లే మార్గం లేక ఎక్కడికక్కడే మురుగు నీరు నిలిచిపోయి దోమలు వృద్ధి చెందుతున్నారు. దోమ పోటుతో ప్రజలు విషజ్వరాల బారిన పడుతూ భయభ్రాంతులకు గురవుతున్నట్లు ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. ఈ బజారు నుండి మురుగు నీరు, వర్షపు నీరు భట్టిప్రోలు చావలి ఆర్ అండ్ బి రహదారి కింద ఏర్పాటు చేసిన తూములు ఊడిపోవడంతో నీళ్ల నిలిచిపోతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ సమస్య పంచాయతీ అధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోవటం లేదని ఆరోపిస్తున్నారు. పంచాయతీలో ఇటీవల జరిగిన అవినీతి విచారణలో గతంలో పనిచేసిన కార్యదర్శులు సస్పెండ్ కావడంతో ఈ గ్రామానికి ఓలేరు నుండి విధులు నిర్వహిస్తున్న కార్యదర్శిని ఇన్చార్జిగా నియమించారు. సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లినప్పటికీ అదిగో, చేస్తాం ఇదిగో చేస్తామని చెబుతున్నారే తప్ప సమస్య పరిష్కరించడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాలు లేకపోయినా ఇళ్ల నుండి విడుదలయ్యే వ్యర్థ నీరు నిలబడిపోవడంతో దుర్వాసన వెదజల్లుతుందని, దీనికి తోడు మురుగు కాలువల వెంట గడ్డి ఏపుగా పెరిగి కాలువలోకి పాకి పెరిగిపోయా యిందని, దీనివలన నీరు బయటకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయని చెబుతున్నారు. రాత్రి సమయంలో గడ్డిలో నుండి పాములు, జెర్రలు రహదారిపై వస్తు ప్రజల కాళ్లకు అడ్డుపడి భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ ఉన్నతాధికారులు చొరవచూపి అద్దేపల్లిలో నెలకొన్న ములుగు సమస్యకు పరిష్కారం చూపాలని ప్రజలు కోరుచున్నారు. ఈ విషయంపై ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి మాంజీ నాయక్ మాట్లాడుతూ సమస్య తన దృష్టికి వచ్చిందని సిబ్బందితో పరిష్కరిస్తానని చెప్పారు.



అద్దేపల్లిలో గడ్డితో పూడిపోయిన మురుగు కాలువ

అంధకారంలో ఆర్టీసీ బస్టాండు

• ఆటో స్టాండుగా మారిన బస్టాండు • పరిశుభ్రత లేని బస్టాండు ఆవరణ



బస్టాండులో నిలిపిన ఆటో

ప్రజాశక్తి - మేదరమెట్ల

ఇది ఆటో స్టాండ్ అనుకుంటే పొరపాటే. అది నిత్యం రద్దీగా ఉండే ఆర్టీసీ బస్టాండు. ఇప్పుడు ఆటోల నిలయమైంది. ఉదయం 4 గంటలు మొదలుకొని సాయంత్రం 7 గంటల వరకు పదుల సంఖ్యలో ఆటోలు బస్టాండ్లో దర్శనమిస్తున్నాయి. మేదరమెట్ల నుండి అద్దంకి వెళ్లే ఆటోలు, మేదరమెట్ల నుండి ఒంగోలు వెళ్లే ఆటోలు హుషారుగా తిరుగుతున్నాయి. రోజుకు 250 నుండి 300 వరకు బస్సులు బస్టాండుకు వచ్చి పోతూ ఉంటాయి. ఈ బస్సుల్లో 2500 నుండి 3వేల మంది వరకు ప్రయాణికులు బస్సులు ఎక్కుతూ దిగుతూ ఉంటుంటారు. ఆ పరిస్థితుల్లో బస్టాండు లోకి ఆటోలు వచ్చి ప్రయాణికులను ఎక్కించుకొని పోవటం వల్ల ఆర్టీసీ ఆదాయానికి గండి కోట్టినట్లేనని ఆర్టీసీ యాజమాన్యం ఎందుకు ఆలోచించటం లేదు. సరైన సమయంలో బస్సులు రాకపోవడం వల్లనే ఆటోలు ఎక్కవలసి వస్తుందని ప్రయాణికులు అంటున్నారు. ఒక్కొక్కసారి అద్దంకి వెళ్ళటానికి 40 నిమిషాలకు పైగా ఎదురు చూస్తూ ఉండవలసి వస్తుందని ప్రయాణికులు అంటున్నారు. వెంటనే బస్సులు పెంచి ఆ సమస్య పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు. అంధకారంలో బస్టాండ్ నిత్యం బస్సులు తిరిగే మెదరమెట్ల బస్టాండులో ఒక్క లైట్ మాత్రమే ఉంది. సాయంత్రం 6 గంటల తరువాత చీకటిలోనే ప్రయాణికులు అవస్థలు పడుతూ ఉన్నారు. బస్టాండ్ దుర్వాసనతో కంపు కొడుతుంది. బస్సుల కోసం నిలబడిన ప్రయాణికులు ముక్కు మూసుకుంటున్నారు. మరుగుదొడ్లు లేకపోవడంతో అక్కడే మూత్ర విసర్జిన చేస్తుండటంతో దుర్వాసన వెదజల్లుతుంది. దీనికి తోడు పిచ్చి చెట్లు, గడ్డితో నిండుకొని పరిశుభ్రతకు తావులేని పరిస్థితి కనిపిస్తుంది. ఆర్టీసీ యాజమాన్యం ఇప్పటికైనా స్పందించి బస్టాండు ఆవరణలో సమస్యలు పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



మొక్కలు నాటుతున్న టిడిపి నాయకులు వీరబద్రయ్య

చెట్ల పెంపకంతో వాతావరణ సమతుల్యత

ప్రజాశక్తి - వేటపాలెం

వాతావరణ సమతుల్యతకు చెట్లు పెంచాలని టిడిపి నాయకులు వీరభద్రయ్య కోరారు. వేటపాలెం పంచాయితీకి చెందిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రంను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో మొక్కలు నాటారు. చెట్లే ప్రగతికి మెట్లని అన్నారు. జాగాబత్తిన పోతురాజు, లాల్ అహ్మద్, పొగడదండ నరసింహారావు, షేక్ సుభాని, బైనా రాజేష్, పంచాయతీ కార్యదర్శి బాలిగ సురేంద్ర పాల్గొన్నారు.

చంద్రబాబు మేనిఫెస్టో గుర్తు చేయాలి

ప్రజాశక్తి అద్దంకి

ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్తూ రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో, చంద్రబాబు మ్యానిఫెస్టోను గుర్తుకు తెస్తూ ఇంటింటికీ ప్రచారం చేయాలని ఎంఎల్‌సి తూమాటి మాధవరావు అన్నారు. నియోజకవర్గంలో వైసిపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైసిపి విస్తృత స్థాయి సమావేశంలో వైసిపి జిల్లా అధ్యక్షులు మేరుగు నాగార్జున, వైసిపి ఇంచార్జ్ పానెం చిన్న హనిమిరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, వైస్ ఎంపిపిలు, వైసిపి పట్టణ, కన్వీనర్లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రంగా చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

వంగవీటి రంగాకు ఘన నివాళి

ప్రజాశక్తి - నగరం

వంగవీటి మోహన రంగా 78వ జయంతి వేడుకలు నగరంలో ఘనంగా నిర్వహించారు. నాగం శ్రీనివాసరావు అలియాస్ రంగా ఏర్పాటు చేసిన వంగవీటి మోహన రంగా చిత్రపటానికి రంగా అభిమానులు చందు సాంబశివరావు, సర్పంచ్ ఇంకొల్లు రామకృష్ణ, పాగోలు వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రంగా సేవలు కొనియాడారు.

కారంచేడు : మండలంలోని స్వర్ణ గ్రామంలో నడిగడ్డ చిరుత నాయుడు యూత్ ఆధ్వర్యంలో వంగవీటి మోహన్రంగా 78వ జయంతి నిర్వహించారు. వంగవీటి విగ్రహానికి పూల దండలు వేసి నివాళి అర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో యువకులు పాల్గొన్నారు.

పంగులూరు : మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా 78వ జయంతి వేడుకలు మండలంలోని చందలూరులో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రేపల్లె సురేష్, వట్టెం శేషయ్య, కసుకుర్తి సత్యనారాయణ, కనకచంద్రరావు, పాలెపు వీరాంజనేయులు పాల్గొన్నారు.

విత్తన ఎంపికలో రైతులు జాగ్రత్త వహించాలి

ప్రజాశక్తి - రేపల్లె



ఎడిఎ అద్దేపల్లి లక్ష్మి

తొలకరి పలకరించడంతో అన్నదాతలు సాగుబడిలో నిమగ్నం అయ్యారు. తీర ప్రాంతంలో వరి సాగుకు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో రైతులు విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు పాటించాల్సి ఉందని ఎడిఎ అద్దేపల్లి లక్ష్మి సూచనలు చేశారు. జూలై చివరలో నార్లు పోసుకుని ఆగస్టులో నాట్లు వేసుకోచ్చని తెలిపారు. రైతు సేవ కేంద్రాల్లో అందుతున్న సేవలపై 'ప్రజాశక్తి'తో వెల్లడించారు.

ప్ర. ఈ ఏడాది ఖరీఫ్ సాగుకు అనుకూల ప్రతికూల పరిస్థితులు ఏమిటి?

జ. రుతుపవనాల గమనాన్ని ఎప్పటికప్పుడు శాస్త్ర సాంకేతిక సహకారంతో ప్రజలకు తెలియజేసే వీలుంది. వ్యవసాయ సహాయకులు గ్రామస్థాయిలో విధులు నిర్వహిస్తున్నారు. వారి నుంచి రైతులు ఎలాంటి సమాచారాన్నయినా తెలుసుకునేందుకు వీలుంది.

ప్ర. ఎటువంటి రకాల వరి సాగు చేస్తే మేలు?

జ. రైతులు పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. కొన్నిరకాల సాగుకు దిగుబడి ఉన్నా మిల్లింగ్‌లో ఇబ్బందుల వల్ల మార్కెట్‌లో కొనే వారు ఉండటం లేదు. అందుకే రైతులు మద్దతు ధర ఉన్న పంటలకే ప్రాధాన్యత ఇవ్వాలని చెప్తున్నాం.

ప్ర. రైతులు వాడకూడని విత్తనాలు ఏమైనా ఉన్నాయా?

జ. బిపిటి 2595, బిపిటి. 3291, ఎంసీఎం 101, ఎంసీఎం 100 రకాలు విత్తనాలు వేసుకోవద్దని రైతులకు చెప్తున్నాం. ఈ రకాల్లో గింజ పొడుగ్గా, లావుగా ఉండి, మిల్లింగులో ముక్కలు కావవడం, తినడానికి అనువుగా లేకపోవడం, నాణ్యతా లోపం ఉండడం వల్ల ఈ రెండు రకాలను ప్రభుత్వం కొనడం లేదు.

ప్ర. రైతాంగానికి ఆశించిన దిగుబడులు ఎందుకు రావట్లేదు?

జ. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు రైతులు పాటించడం లేదు. సిఫార్సు చేసిన ఎరువుల మోతాదును వాడాలి. పొటాష్ మొదటి విడతగా దమ్ములో, రెండో విడతగా అంకురం సమయంలో వేయకపోవడం, మేలైన నీటి, కలుపు యాజమాన్య పద్ధతులు పాటించకపోవడం వల్ల రైతుకు నష్టం వాటిల్లుతోంది.

ప్ర. ఈ ఖరీఫ్‌లో విత్తనాలు రైతులకు అందించేందుకు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారు?

జ. నియోజకవర్గంలో 75 రైతు సేవ కేంద్రాల్లో విత్తనాల సమాచారాన్ని రైతులకు అందుబాటులో ఉంచుతూ విస్తృత ప్రచారం చేస్తున్నాం. రానున్న ఖరీఫ్‌లో అధిక దిగుబడులు పొందడానికి సాగుకు అనుకూలమైన రకాల ఎంపిక చేసుకోవాలి.

జలజీవన్ మిషన్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి - సంతమాగులూరు



శంకుస్థాపనలో మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందే విధంగా సిఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మండలంలోని కామేపల్లిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన ప్రజలతో మాట్లాడారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ.43 లక్షలతో చేపట్టిన జలజీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డును ప్రారంభించారు. పుట్టావారిపాలెంకు చెందిన దివ్యాంగులు పూర్ణ శ్రీనివాసరావు, నంబుల అంకమ్మరావుతోపాటు మరో ఐదుగురికి ట్రై స్కూటీలు అందజేశారు. ప్రభుత్వ పథకాల అమలుపై కరపత్రాలు ఇంటింటికి అందజేశారు. గ్యాస్ నగదు, తల్లికి వందనం డబ్బు ఇంతవరకు పడలేదని కొందరు మహిళలు మంత్రికి ఫిర్యాదు చేశారు. వెంటనే పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. గ్రామంలో గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించారు. ప్రజలకు కష్టాలు రాకుండ చూడాలని సిఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నాడని అన్నారు. అధికారులు కూడా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో గమనించాలని అన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ తేలప్రోలు రమేష్, సర్పంచి గుండపునేని విజయలక్ష్మి, తహశీల్దారు కె రవిబాబు, ఎంపిడిఒ జ్యోతిర్మయి, ఎలక్ట్రికల్ డిఈ మస్తానరావు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు సన్నెబోయిన గురు యాదవ్, మాజీ ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు, సిహెచ్ వాసురెడ్డి, డి గాలెయ్య, జి సురేష్, మాదాల సుబ్బారావు పాల్గొన్నారు.

రైతులకు డక్కన్ పొగాకు కంపెనీ హామీ

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలో నల్లబర్లి పొగాకు జిపిఐ, ఐటిసి నాణ్యత ఇతర కంపెనీలు వెనుక్కు తగ్గిన సందర్భంలో దక్కన్ కంపెనీ తాళ్ళ మీదనే గ్రేడింగ్ లేకుండా క్వింటా రూ.9 వేలకు కొంటున్నారు. ఇది తమకు గ్రేడింగ్ ఖర్చు తగ్గిస్తుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దక్కన్ కంపెనీ రైతుల పక్షం నిలబడటం ఆనందంగా ఉందని అంటున్నారు. మండలంలోని సురవరపల్లిలో ఆ కంపెనీ బయ్యర్లు నల్లబర్లి పొగాకు తాళ్ళ మీదనే కొన్నారు. రైతు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటివరకు జిపిఐ, ఐటిసి కంపెనీలు నిబంధనలు పెట్టి తక్కువ రేటుకు కొన్నారు. దక్కన్ కంపెనీ తాళ్ళ మీద రూ.9వేలకు కొనడం ఆనందంగా ఉందన్నారు. మొదటి నుండి డక్కన్ కంపెనీ తమకు మేలు చేస్తుందని రైతులు అంటున్నారు. దక్కన్ కంపెనీ కొనుగోలుకు ముందుకు రావడంతో కొంత మానసిక ఆందోళన తగ్గిందని సురవరపుపల్లి రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అయోమయంలో రైతులు

ప్రజాశక్తి - పంగులూరు



ట్రాక్టర్‌తో దుక్కి దున్నుతున్న దృశ్యం

ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. రైతులు ఒకవైపు దుక్కులు దున్నుతున్నారు. పొలాలను పంటల సాగుకు సిద్ధం చేస్తున్నారు. అయితే ఆ పొలంలో ఏ పంట వేయాలో తేల్చుకోలేని పరిస్థితుల్లో రైతాంగం ఉన్నారు. ఏ పంట వేస్తే ప్రస్తుతం ఉన్న అప్పుల నుంచి బయట పడగలమో, ఏ పంట వేస్తే తమ సమస్యలు పరిష్కారం అవుతాయో అర్థంకాక అయోమయ స్థితిలో రైతాంగం ఉన్నారు. పంగులూరు ప్రాంతంలో గత పదేళ్ల నుంచి పరిశీలిస్తే ఈ ప్రాంతంలో మొదట శనగ పంట ఎక్కువగా సాగు చేశారు. నాలుగైదేళ్లుగా బాగా లాభసాటిగా ఉన్న ఆ పంట ఒకసారిగా రైతులను నష్టాలు ఊబిలోకి నెట్టింది. రైతులు ఆ పంట సాగును క్రమీపి తగ్గించు కుంటూ వచ్చారు. ఇప్పుడు కూడా ఈ ప్రాంతంలో ఉన్న శీతల గిడ్డంగుల్లో రైతుల శనగలు ఏళ్ల తరబడి మగ్గుతున్నాయి. సరైన గిట్టుబాటు ధర లేక శనగలు అమ్ముకోలేక రైతులు సతమతం అవుతున్నారు. మండలంలో ఖరీఫ్, రబీ సీజన్లలో కలిపి మొత్తం ఐదు వేల ఎకరాల్లో తెల్ల బర్లి, నల్లబర్లి పొగాకు సాగు చేశారు. సుమారు 80వేల క్వింటాళ్లు దిగుబడి వచ్చింది. నల్లబర్లి పొగాకును కొనేందుకు కంపెనీలు ముందుకు రాకపోవడం, నెలల తరబడి పొగాకు మండెలుఇళ్ల వద్ద ఉండిపోవటం, అసలు ఈ ఏడాది పొగాకు కొంటారా? కొనరా? అనే అనుమానాలు రైతులకు రావడం, మూడు నెలలుగా రైతు సంఘం పోరాటంతో ప్రభుత్వం దిగివచ్చి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు కేంద్రాలు ప్రారంభించింది. దీంతో రైతుల్లో కొంత మనశ్శాంతి కలిగింది. రైతుల్లో అయోమయ పరిస్థితి నెలకొంది. మిర్చి వేయాలా, శనగ వేయాలా, పొగాకు వేయాలా, పత్తి వేయాలా, మొక్కజొన్న వేయాలా అనేది తేల్చుకో లేకుండా ఉన్నారు. ఏ పంట వేసిన రైతుకు ప్రతి ఏటా నష్టాలే వస్తున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా ఫలానా పంట వేయండి, దీనికి గిట్టుబాటు ధర ఇంత ఇస్తామని ప్రకటించి, పంట సాగుకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించి, మార్కెట్ సౌకర్యం కూడా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

మురుగు నీటి శుద్ధి కేంద్రానికి స్థలం సేకరణ

ప్రజాశక్తి - పంగులూరు



స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

మల, మురుగు శుద్ధి కేంద్రానికి స్థలాన్ని సేకరించినట్లు తహశీల్దారు పి సింగారావు తెలిపారు. మండలంలోని తూర్పు కొప్పెరపాడులోని సర్వే నెంబర్ 299లో ఎకరం స్థలాన్ని సేకరించి ఎంపిడిఒ కె స్వరూపరాణికి అప్పగించినట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. మండల స్థాయిలో మల, మురుగు శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు స్థలం సేకరించామని, ఈ భూమికి సంబంధించిన పత్రాలను ఎంపిడిఒకు అందజేశామని చెప్పారు. గ్రామాల్లోని ఇళ్ళ నుండి సెప్టిక్ ట్యాంకుల ద్వారా సేకరించిన మల, మూత్రాలను రోడ్ల వెంబడి వదలడం వలన ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని చెప్పారు. ఆ వ్యర్థాలను ఈ కేంద్రం వద్దకు తరలించి, హానికరమైన కారకాలను శుద్ధి చేస్తారని అన్నారు. దీనివలన ప్రజల ఆరోగ్యాలపై దుష్ప్రభావాలు ఉండవని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎఇ శివయ్య, స్థానిక నాయకులు శ్రీనివాసరావు, తూర్పు కొప్పెరపాడు విఆర్ఒ, పంచాయతీ సెక్రటరీ, విలేజ్ సర్వేయర్ పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అపహరణ

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అనంతవరంలో బడ్డీ కొట్టు నడుపుకుంటూ జీవిస్తున్న బెల్లంకొండచంద్రశేఖరరావు చిలకలూరిపేట నుండి రాత్రి పది గంటల సమయంలో తన వాహనంపై అనంతరం వస్తుండగా ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు రెండు వాహనాలపై వెనక నుండి వచ్చి అతన్ని క్రాస్ చేస్తూ భుజంపై టచ్ చేశారు. తెలిసిన వారేమోనని బైకు ఆపగా ఆ వ్యక్తుల్లో ఒకరైన చందు చంద్రశేఖర్ బండి ఇంజన్ ఆపే తాళం తీసుకున్నాడు. మరో వ్యక్తి నీకు కళ్ళజోడు ఉంది. నువ్వే మా అబ్బాయిని కొట్టావంటని బెదిరించారు. తాను కాదని చెబుతూ తన జేబులోని ఫోన్ తీసి చేతితో పట్టుకోగా అదే సమయంలో అనంతవరం వైపు నుండి మరో వాహనం రావడం చూసి తన చేసిలో ఫోన్ తీసుకొని పారిపోయారని బాధితుడు చంద్రశేఖరరావు పేర్కొన్నారు. తనకు న్యాయం చేయాలని చిలకలూరిపేట పోలీసులకు చేసిన పిర్యాదులో కోరారు.



ఆనందబాబును సత్కరిస్తున్న టిడిపి నూతన కార్యవర్గం

టిడిపి కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - చుండూరు

తెలుగుదేశం మండల నూతన కార్యవర్గాన్ని నియమించారు. టిడిపి మండల అధ్యక్షుడు తమ్మా శివారెడ్డి, ఉపాధ్యక్షులు మారిశెట్టి వెంకట రామయ్య, ప్రధాన కార్యదర్శి దేవరపల్లి అనిల్ కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శులు తోట శ్రీనివాసరావు, పటాన్ బుడే, రామిరెడ్డి సాంబిరెడ్డి, కార్యదర్శులు ఘంటా నరేష్, మాణికల బసవయ్య, రావి సునీత, తాడిశెట్టి మురళీకృష్ణ, చుండూరు మండలం 2వ క్లస్టర్ కన్వీనర్ కావూరు శ్రీనివాసరావు, తెలుగు రైతు అధ్యక్షులు రావిశెట్టి శ్రీనివాసరావు, ఎస్సి సెల్ చందోలు జాన్, బిసి సెల్ భీమవరపు శ్రీమాన్, ఎస్టి సెల్ పాలపర్తి సుబ్బారావును శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు నియమించారు.



మాట్లాడుతున్న ఎంపిడిఒ స్వరూపరాణి

సూర్య ఘర్ పథకాన్ని ఉపయోగించుకోవాలి

ప్రజాశక్తి - పంగులూరు

ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాన్ని ఉపయోగించుకోవాలని ఎంపిడిఒ స్వరూపరాణి కోరారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం జరిగిన గ్రామ సంఘాల అధ్యక్షులు, విఒఎల సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ సూర్యఘర్ పథకం ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. దీనిని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు. రూ.2.20లక్షలు ఉంటుందని, లబ్ధిదారుని వాటా రూ.20వేలు తక్షణమే చెల్లించాలని, అలా చెల్లించిన వారికి రూ.78వేలు యూనిట్ సబ్సిడీ ఇస్తారని తెలిపారు. యూనిట్స్ బిగించిన 15 రోజుల తర్వాత సబ్సిడీ లబ్ధిదారుని ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. బిసి కులాలకైతే అదనంగా రూ.20 వేలు సబ్సిడీ వస్తుందని తెలిపారు. ఎపిఎం కోటేశ్వరరావు మాట్లాడుతూ లబ్ధిదారులను గుర్తించి, రిజిస్ట్రేషన్ చేయించాలని విఒఎలకు సూచించారు. శ్రీనిధి బ్యాంకు నుండి రుణాలు తీసుకున్న సంఘాలు సక్రమంగా వాయిదాలు చెల్లించాలని, ఎన్‌పిఎ ఉన్న సంఘాలకు, గ్రూపులకు నోటీసులు జారీ చేయాలని తెలిపారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు మాధవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీనిధి మేనేజర్ నాగ శంకర్, సిసిలు సాల్మన్, సురేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



కరపత్ర ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

9న టైర్ బంద్

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఈనెల 9న దేశవ్యాప్తంగా సమ్మె సందర్భంగా రవాణా రంగ కార్మికులు టైర్ బంద్ నిర్వహించాలని ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్ పిలుపు నిచ్చింది. టైర్ బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక అద్దంకి బస్టాండ్ ప్రాంతంలో శుక్రవారం కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ ఒంగోలు నగర కార్యదర్శి తంబి శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాల వలన రవాణా రంగంలో తీవ్ర సంక్షోభం ఏర్పడినట్లు పేర్కొన్నారు. టోల్‌గేట్లు, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ,పెట్రోలు డీజిల్ ఛార్జీలు విపరీతంగా పెంచారన్నారు. రాష్ట్రంలో జీవో నెంబర్ 21 పేరుతో ఆటో, ట్యాక్సీ, లారీలపై అదనపు భారాలు వేశారన్నారు.ఓలా ,రాపిడో లాంటి కార్పొరేట్ కంపెనీలను రవాణా రంగంలోకి అనుమతి ఇవ్వడంతో ఆటో, టాక్సీ రంగంలో ఉపాధి పొందుతున్న వారి జీవితాలు దినదినగండంగా మారాయన్నారు. కార్మికులకు కనీస పనిగంటలు, కనీస వేతనాలు అమలు, ఇఎస్ఐ, పిఎఫ్, ప్రమాద బీమా,వంటి సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వానికి అనేక సార్లు విజ్ఞప్తి చేసినా స్పందించని పరిస్థితి ఉందన్నారు. 11 కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 9న నిర్వహిస్తున్న దేశావ్యాప్త సమ్మె లో ఆటో ,టాక్సీ , లారీ డ్రైవర్లు, క్లీనర్లు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి.మహేష్ మాట్లాడుతూ సంక్షేమ బోర్డు ఏర్పాటుతో పాటు, ప్రభుత్వం ఆటో కార్మికులకు పర్మినెంట్ స్టాండ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన ఆటో కార్మికులకు వాహన మిత్ర పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్‌టిసిలో కనీస వేతనం చట్టం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు వెంకట్రావు, కొండలు, శ్రీను, మాధవరావు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెకు సిపిఎం మద్దతు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, ప్రభుత్వ సంస్థలు కాపాడాలని కోరుతూ ఈనెల 9న నిర్వహిస్తున్న దేశ వ్యాప్త సమ్మెకు సిపిఎం ఒంగోలు నగర కమిటీ సంపూర్ణ మద్దతును ప్రకటించింది. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.రమేష్ అధ్యక్షతన సుందరయ్య భవన్‌లో జరిగిన నగర కమిటీ సమావేశ నిర్ణయాలను నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు పత్రికలకు శుక్రవారం విడుదల చేశారు. బ్రిటిష్ కాలంలో పోరాడి సాధించుకున్న కార్మికచట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో తెచ్చిన 4 లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని , స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, పని గంటలు తగ్గించాలని తదితర డిమాండ్ల సాధన కోసం కార్మిక వర్గం చేస్తున్న సమ్మెకు తాము సంఘీభావం తెలుపుతున్నామన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాన్ని 10 పెంచాలన్న నిర్ణయం అప్రజాస్వామికమన్నారు. కార్మిక చట్టాలను మార్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చుతున్నారని ఆరోపించారు. యజమానులకు అనుకూలంగా లేబర్ కోడ్స్ తెస్తున్నట్లు ఆరోపించారు. లేబర్ కోడ్స్ అమలు అయితే యాజమాన్యం దయాదక్షిణ్యాలపై బతకాల్సి వస్తుందన్నారు. కార్మిక వర్గం చేస్తున్న పోరాటానికి సిపిఎం మద్దతిస్తున్నట్లు ప్రకటించారు. కార్మికులందరూ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నగర నాయకులు తంబి శ్రీనివాసులు, ఎన్.వీరాస్వామి, దామా శ్రీనివాసులు, ,మహేష్,బివి.రావు పాల్గొన్నారు



మాట్లాడుతున్న చీకటి శ్రీనివాసరావు

దేశవ్యాప్త సమ్మెకు డవైఎఫ్ఐ మద్దతు

ఈనెల 9న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు భారత ప్రజాతంత్ర యువజన సమైక్య జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కెవి.పిచ్చయ్య, కెఎఫ్.బాబు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరణ చేస్తూ యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా చేపట్టే ఈ సమ్మెలో యువతీ. యువకులు ,నిరుద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో 32 మంది ప్రాణాల త్యాగాల ఫలితంగా సాధించిన ఉక్కు పరిశ్రమను కేంద్రం ప్రైవేటీకరణ చేసే దిశగా కేంద్ర ప్రయత్నం కుట్ర చేస్తుందన్నారు. దీంతో ఉక్కు పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగులు, పరోక్షంగా లక్షలాది మంది ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఈ పాటికే ఉన్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి ఇప్పుడు 10 గంటల పని విధానాన్ని తీసుకొస్తుందన్నారు.కార్మిక కర్షక సమస్యలను పరిష్కరించ కుండా దేశాన్ని అంబానీ అదానీ లకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రజలకు గురిచేస్తే ప్రయత్నిస్తుందన్నారు. ప్రకాశాన్ని వెనుక బడ్డ జిల్లాగా గుర్తించామని గతంలో చెప్పినా నేటికీ నిధులు మంజూరు చేయలేదన్నారు. వెలిగొండ ప్రాజెక్ట్, దర్శిలో అర్ధంతరం గా నిలిచిపోయిన డ్రైవింగ్ స్కూల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలన్నారు. ఈ నెల 21 నుంచి నిర్వహిస్తున్న పార్లమెంట్ సమావేశాలకు ముందే ఈ నెల 18,19 తేదీలలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డిల్లీ జంతర్ మంతర్ మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా నిర్వ హిస్తున్న దేశవ్యాప్త సమ్మెలో యువతీ, యువకులు,నిరుద్యోగులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

బ్రిటీష్‌వారి దుర్మార్గాలకు, దౌర్జన్యాలకు, దోపిడీకి గురతున్న మన్యం ప్రజల విముక్తికి పోరాటం నడిపిన అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో విద్య ప్రైవేటికరణకు వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలాని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షులు కంకణాల ఆంజనేయులు పిలుపు నిచ్చారు. అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా ఒంగోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీతా రామరాజు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బండి వీరాస్వామి అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో ఆంజనేయులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలు, గిరిజనుల నివాస ప్రాంత జీవన సమస్యలకు పరిష్కారం చెప్పి, విద్య, మూలికా వైద్య సేవ, సహాయ కార్యక్రమాలు చేసి అల్లూరి ఆకట్టుకున్నాడని గుర్తు చేశారు. ప్రజాపంథా పద్ధతిలో ప్రజలకు కూడగట్టి బ్రిటీష్ వారితో తిరుగుబాటుకు సమాయత్తం చేశారన్నారు. అధ్య యనం, ఆచరణ, అతి సామాన్య, నిరాడంబర జీవితం, గడిపిన ఆయన ఎటువంటి ప్రలోబాలకు లొంగక ప్రాణ త్యాగానికి సిద్ధపడటం అల్లూరిలో చూసా మన్నారు అల్లూరిని కీర్తిస్తున్న పాలకులు ఆయన ఆశయాలకు తూట్లు పొడు స్తున్నారని విమర్శించారు. గిరిజనులు పోరాడి సాధించుకున్న అటవీ హక్కుల చట్టానికి మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తున్నట్లు పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి సిహెచ్.వినోద్ మాట్లాడుతూ మాటల్లో అల్లూరిని ఆకాశానికి ఎత్తుతూ చేతల్లో సామ్రాజ్య వాద, దోపిడీ విధానాలతో అల్లూరి స్ఫూర్తిని పాతాళానికి తొక్కుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, జగన్మోహన్ రెడ్డి కూడా ప్రజా, గిరిజన వ్యతిరేక మోడఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విజయ్, ఆనంద్ బాబు,కార్తీక్, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు



నివాళులర్పిస్తున్న బాపట్ల ఎస్‌పి తుషార్ డూడి

ఎకెయులో..

రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురొడ్డి , ఎందరో స్వాతంత్రోద్యమ నాయ కులకు ఆదర్శంగా నిలిచిన స్వర్గీయ అల్లూరి సీతా రామరాజు జీవితం యువతకు స్ఫూర్తి దాయకమని ఆంధ్రకేసరి యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ డివిఆర్.మూర్తి తెలిపారు. మన్యం వీరుడు అల్లూరి సీతా రామరాజు 128వ జయంతిని పురస్కరించుకొని యూనివర్సిటీ కళాశాల ప్రాంగణంలో అల్లూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోవిసి ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.రాజ మోహన్ రావు, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎన్. నిర్మలా మణి, సిడిసి డీన్ ప్రొఫెసర్ జి. సోమ శేఖర, ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బాపట్ల జిల్లా : నేటి యువత అల్లూరి సీతారామరాజు ను ఆదర్శంగా తీసుకొని నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని ఎస్‌పి తుషార్ డూడి తెలిపారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎస్‌పి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఓ మహోజ్వల శక్తి అని తెలిపారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కోసం తన ప్రాణాలర్పించిన యోధుడన్నారు.ే సీతారామరాజుకు చిన్నతనం నుంచే దేశభక్తి, నాయకత్వ లక్షణాలు అలవడినాయన్నారు. భారతదేశంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా, మన్యం ప్రజల హక్కుల కోసం సాయుధ పోరాటాన్ని సాగించిన భారతీయ విప్లవకారుడన్నారు. ఆయన పోరాట పటిమ, విప్లవ కార్యాచరణ అనితర సాధ్యమని, అతని వీరోచిత సాహసకత్యాలకు స్థానిక ప్రజలు అతనికి మన్యం వీరుడు, అగ్గి పిడుగు అనే బిరుదులు ఇచ్చారన్నారు. బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా పోరాడుతూ వారికి కంటిమీద కునుకులేకుండా చేశాడన్నారు. విప్లవాన్ని అణచివేసేందుకు బ్రిటిష్ ప్రభుత్వం మన్యం ప్రజలను హింసిస్తుండడంతో ప్రాణత్యాగానికి సిద్ధపడి లొంగిపోయి ఆంగ్లేయుల తూటాలకు తుదిశ్వాస విడిచారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్‌పి పి.విజయసారథి, జిల్లా ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దిన్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.